క్లుప్తంగా

రేపు పాలకొల్లు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోసపూరితమైన పరిపాలన కొన సాగిస్తుందని ఈ మోసపూరితమైన పరిపాలన గురించి ప్రజలకు తెలియజేయడానికే బాబు షూరిటీ మోసం గ్యారంటీ నినాదంతో పాల కొల్లు పట్టణంలో నియోజకవర్గస్థాయి సమా వేశం నిర్వహించనున్నట్లు పట్టణ వైఎస్సార్ సీపీ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. శని వారం పట్టణంలో లయన్స్ కమ్యూనిటీ హాలు నందు మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా స్థాయి నాకులు, అసెంబ్లీ నియో జకవర్గాల ఇన్‌చార్జ్‌లు పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ స్థాయి నాయ కులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొ నాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ఫిషరీస్ కాలేజ్ డే వేడుక



బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

నరసాపురం: నరసాపురం ఆక్వా యూనివర్సిటీకి సంబంధించి ఫిషరీస్ కాలేజ్ డే, ఫిష్‌ఫార్మర్స్ డే వేడుకను గురువారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆక్వా రంగ అభి వృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఫిషరీస్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ డి.సుగుణ మాట్లా డుతూ ఆక్వా రంగానికి సంబంధించిన కోర్సు లను అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవచ్చని చెప్పారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇలాంటి వేడుక లను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫిషరీస్ కాలేజ్ ప్రిన్సిపాల్ టి.నీరజ, రిటైర్డ్ డీన్ టి.గోపాలరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.వీరభ ద్రరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాలలో ఉచిత కుట్టు శిక్షణ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణ రావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వసుధ ఫౌండేషన్ సౌజన్యంతో రెండు నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ నేర్పనున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ డా శోభారాణి తెలిపారు. గురువారం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ బుద్దరాజు కుట్టు మెషీ న్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ రవిశంకర్, పూర్వ విద్యార్థిని నాగలక్ష్మి, డాక్టర్ మణిమాల తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

పాలకొల్లు సెంట్రల్: గ్రామీణ ప్రాంతాల్లో సీజ నల్ వ్యాధులు ప్రబలినప్పుడు వైద్య సిబ్బంది వెంటనే స్పందించి ప్రజలకు తక్షణ వైద్య సహా యం అందించాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం మండలంలోని లంకలకోడేరు గ్రామంలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచే సిన ప్రథమ వైద్య చికిత్స కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయు డు టీబీ ముక్తి భారత్‌పై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్యజీ వన్, అంగర రామ్మోహన్, సర్పంచ్ చొప్పల రజని, ఎంపీటీసీ సభ్యురాలు ఆకుల ధనలక్ష్మి, పెన్మెత్స సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నరసాపురం: స్థానిక ఆర్టీసీ డిపోలో అవుట్‌సో ర్సింగ్‌లో రోజువారీ వేతనాలకు పని చేయడా నికి డ్రైవర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్టు నరసాపురం డిపో మేనేజర్ ఎస్.సుబ్బ న్నరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బయోడే టా, గతంలో ఎలాంటి ప్రమాదాలు చేయ లేదని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ నుంచి లెటర్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు ఈ నెల 14వ తేదీ సాయంత్ర 5గంటలలోపు అసిస్టెంట్ డిపో మేనేజర్ టి.ధనలక్ష్మికు అందించాలని పేర్కొ న్నారు. మరిన్ని వివరాలకు 73828 08167 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకొల్లు సెంట్రల్: నియోజకవర్గంలో వివిధ విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈఈ కె మధుకుమార్ తెలిపారు. ఈ మేరకు గురు వారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణంలో బస్టాండ్ ఏరియా, మారుతి సెం టర్, బ్యాంక్ కాలనీ, శ్రీరామ్‌పేట, మావుళ్ల మ్మపేట, శాంతినగర్, వడలివాని పేట, కెనాల్ రోడ్డు ఏరియాలు, అలాగే పాలకొల్లు మండ లంలో దగ్గులూరు, బల్లిపాడు, శివదేవుని చిక్కాల గ్రామాల్లో యలమంచిలి మండలంలో కాజ వెస్ట్,గగ్గిపర్రు, అడవిపాలెం, పోడూరు మండలంలో పెనుమదం, వ్వన చెరువు,రాజు లగరువు,ఫిష్ ట్యాంక్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

డ్రెయిన్ల తవ్వకాలతో అవస్థలు



పెనుమంత్ర గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఇలా

వర్షాకాలం ప్రారంభంలో జేసీబీలతో పంట కాలువల డ్రెయిన్‌లు పూడికతీత పనులు చేయడం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవిలో ఉపాధి హామీ పనుల్లో చేపట్టాల్సిన పనులను కాలువలు వచ్చిన తర్వాత చేయడంతో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. ఆల మూరు, పెనుమంత్ర రాజీవ్ కాలనీల్లో వారం రోజుల క్రితం తవ్విన డ్రెయిన్‌ల మట్టి మెయిన్ రోడ్డు మార్జిన్‌లోనే వదిలేశారు. ఇటీవల పెనుమంత్ర గ్రామపంచాయతీ ఎదురుగా దళిత వాడ నుంచి ప్రవహిస్తున్న డ్రెయిన్‌ను జేసీబీతో తవ్వారు. అయితే నీరు కారుతూ ఉండగానే ట్రాక్టర్లతో డంపింగ్‌యార్డుకు మట్టిని తరలించ దంతో రోడ్లన్నీ బురదమయంగా మారాయి. శని వారం మార్కెట్ పరిసర ప్రాంతాలు దుర్గంధభరి తంగా మారాయి. - పెనుమంత్ర



రాజీవ్‌కాలనీ వద్ద డ్రెయిన్ తవ్వి మట్టిని స్టేట్‌హైవే మార్జిన్‌లో వేస్తున్న దృశ్యం (ఫైల్)



ఆలమూరు వద్ద డ్రెయిన్ తవ్విన మట్టిని రోడ్డు మీదే వదిలేసిన దృశ్యం

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యా లయం నుంచి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పాలకొల్లు మునిసిపల్ అనుబంధ విభాగాల యూత్ వింగ్ అధ్యక్షుడిగా యాతం నారా యణరావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కడలి రామలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షుడిగా చెన్ను విజ య్, బీసీ సెల్ అధ్యక్షుడిగా గేదెల నరసింహరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పసుపులేటి రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా దేవరకొండ సురేష్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షురాలిగా షేక్ చాంద్‌బీబీ, క్రిస్టి యన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా కోన శామ్యూల్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా సనమండ సురేష్, మునిసిపల్ వింగ్ అధ్యక్షుడిగా జోగి వెంకటేశ్వర రావు, ఆర్‌టీఐ వింగ్ అధ్యక్షుడిగా బొర్రా రమేష్, వలంటీర్ వింగ్ అధ్యక్షుడిగా పంబ బాలాజీ, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా ఈద మధు, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా టంగుటూరి కృష్ణచరణ్, వీవర్స్ వింగ్ అధ్యక్షుడిగా నీలంశెట్టి సత్య ప్రసాద్, వైఎస్సార్ టీయూసీ వింగ్ అధ్యక్షుడిగా పితాని శేఖర్, అంగన్‌వాడీ వింగ్ అధ్యక్షురాలిగా కుడిపూడి నాగలక్ష్మి, లీగల్ సెల్ అధ్యక్షుడిగా పిట్టా రాజ్ కుమార్, కల్చరల్ వింగ్ అధ్యక్షురాలిగా ముంగండ సురేఖ, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడిగా రోణం కి శ్రీను, ఐటీ వింగ్ అధ్యక్షుడిగా కొండా గణేష్, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా బొజ్జా కృష్ణ, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడిగా చేగొండి కిషోర్, ఇంటలె క్చువల్ ఫోరం అధ్యక్షుడిగా కలిగితి వరప్రసాద్, బూత్ కమిటీ వింగ్ అధ్యక్షుడిగా అనిశెట్టి భార్గవ రెడ్డి, పబ్లిసిటి వింగ్ అధ్యక్షుడిగా కెల్లా పెద్దిరాజు లను నియమించారు.

యలమంచిలి మండలంలో..

యలమంచిలి మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా పులి వెంకట సుబ్రహ్మణ్యం, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అనిశెటటి మల్లిక, రైతు విభాగం అధ్యక్షుడిగా గణపబత్తుల ఏసుబాబు, బీసీ సెల్ అధ్యక్షుడిగా గుబ్బల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మంద హరికృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షు డిగా ఎలుపూడి శామ్యూల్, మైనార్టీ సెల్ అధ్యక్షు డిగా ఎస్‌కే ఫక్రుద్దీన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్య క్షుడిగా పేరూరి జాన్ విల్‌సన్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా వర్ధనపు వివేక్, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడిగా పాలంకి శ్రీనివాసరావు, ఆర్‌టీఐ వింగ్ అధ్యక్షుడిగా తాడి సునీల్‌కుమార్, వలంటీర్స్ వింగ్ అధ్యక్షుడిగా ఉచ్చుల పిలిప్‌రాజు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా వలవల ధర్మారావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, వీవర్స్ వింగ్ అధ్యక్షుడిగా తాళ్ల కోటేశ్వరరావు, వైఎస్సార్‌టీ యూసీ వింగ్అధ్యక్షుడిగా తానేటి సుధాకర్ (చిన్న), అంగన్‌వాడీ వింగ్ అధ్యక్షురాలిగా అడ్డాల ఉమా దేవి, లీగల్ సెల్ అధ్యక్షుడిగా కండిబోయిన బి.శ్రీనాథ్, కల్చరల్ వింగ్ అధ్యక్షుడిగా అడబాల రామ్మోహనరావు, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షు డిగా మోకా ప్రేమ్‌చంద్, ఐటీ వింగ్ అధ్యక్షుడిగా గుబ్బల రవితేజ, దివ్యాంగుల విభాగం అధ్యక్షు డిగా లంకా కిషోర్, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడిగా సత్తినీడి మదన్ గోపాల్, ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడిగా ఇలపకుర్తి నరసింహరావు (పండు), బూత్ కమిటీ అధ్యక్షుడిగా కడిమి బాలరాజు, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా లంక శ్రీనులను నియ మించారు.

తూతూమంత్రంగా మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్

నరసాపురం: పట్టణంలో గురువారం ప్రభుత్వ పాఠ శాలల్లో నిర్వహించిన మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ కార్యక్రమలు తూతూమంత్రంగా మొక్కుబడిగా సాగాయి. గత కొన్ని రోజులుగా ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేయించి కార్యక్రమాన్ని మమ అనిపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కూడా పెద్దగా స్పం దన రాలేదు. పట్టణంలోని లెనిన్ హైస్కూల్, పీయూ పాలెం స్కూళ్లలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దగా హాజరుకాలేదు. ఇక ఎక్కడా పేరెంట్స్ చేత మాట్లాడించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తల్లితండ్రులు మాట్లాడితే పాఠశాలల్లో సమస్యలపై నిలదీస్తారని భయపడి ముందుగా ఇలాంటి జాగ్రత్తలు తీసుకున్నారనే విమర్శలు వస్తున్నాయి.

తల్లులకు పాదపూజలు

పెనుగొండ: ఆచంట నియోజక వర్గంలో పెనుగొం డ, ఆచంట, పోడూరు మండలాల్లో గురువారం మెగా పేరేంట్స్ డే నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లోనూ, పలు ప్రైవేట్ పాఠశా లల్లో, చెరుకువాడ జెడ్పీ పాఠశాల, వడలి, సిద్ధాం తం, దేవ, ఇలపర్రుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోనూ విద్యార్థులు తల్లులకు పాద పూజలు నిర్వహించారు. ఆచంటలోని ఎంవీఆర్ జూనియర్ కళాశాల, వల్లూరు, ఆచంట వేమవరం, కొడమంచిలి, కోడేరు, పెనుమంచిలి పాఠశాల ల్లోనూ మెగా పేరెంట్ డే నిర్వహించారు. పోడూ రులో భారీ సంఖ్యలో హాజరైన తల్లులకు సామూ హిక పూజలు నిర్వహించారు. అలాగే ఇటీవల విడు దలైన సీఏ ఫరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన ములపర్రుకు చెందిన నార్కెడమిల్లి అజయ్‌ను సిద్ధాంతంలో ఘనంగా సత్కరించారు. ఆయా కార్య క్రమాల్లో ఆచంట జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, సర్పంచ్‌లు నక్కా శ్యామలాసోనీ, కాసాని విజయలక్ష్మి, చింతపల్లి గనిరాజు, కోట సరోజినీ వెంకటేశ్వరరావు, మండల అధికారులు పాల్గొన్నారు.



నరసాపురం: లెనిన్ మున్సిపల్ హైస్కూల్ వద్ద తూతూ మంత్రంగా పీటీఎం సమావేశం



పెనుగొండ: పోడూరు కల్నల్ డీఎస్ రాజు జెడ్పీ పాఠశాలలో సామూహిక పాద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

యలమంచిలిలో..

యలమంచిలి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందాలంటే తల్లిదండ్రులు క్రమం తప్పకుం డా పాఠశాలలను సందర్శించాలని తహసీల్దార్ గ్రం థి నాగ వెంకట పవన్‌కుమార్ కోరారు. మేడపా డులో హైస్కూల్‌లో గురువారం జరిగిన మెగా పీటీ ఎం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుం దన్నారు.

ముత్యాలపల్లిలో..

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరి షత్ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథు లుగా పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవ గాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు తల్లి దండ్రులకు పాద పూజ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ దాసి రాజు, తహసీల్దార్ కె.రాజ్ కిషోర్, ఎం పీడీఓ సి.హెచ్ త్రిశూలపాణి, ఏపీడీ పి.సుజాత, ఎంఈఓ-1 పుష్పరాజ్యం, ఎంఈఓ-2 శామ్యూల్ జాన్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు అందని గౌరవ వేతనం

సమస్యలు విన్నవిస్తున్నా పట్టించుకోని అధికారులు

నరసాపురం రూరల్: రాష్ట్రంలో కూటమి సర్కారు ఏర్పడి ఏడాది కావస్తోంది. ఎన్ని కల హామీలను గాలికి వదిలిన ప్రభుత్వం కనీసం పాలన వ్యవహారాల్లో సైతం ఇష్టారీ తిగా వ్యవహరిస్తూ కుప్పిగంతులు వేస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను విస్మరిస్తున్నారనే విమర్శలు న్నాయి. ప్రజల నుంచి ఎంపికైన ప్రజాప్రతి నిధులు సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగ స్వామ్యులను చేయకపోవడంపై తీవ్ర అభ్య తరం వ్యక్తంచేస్తున్నారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకు గౌరవవేతనం కూడా మంజూరు చేయలేదు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధా న్యం ఇవ్వకుండా టీడీపీ నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పలువురు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేస్తు న్నారు. నియోజకవర్గంలోని రెండు మం డలాల్లో 40 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వారికి ప్రతినెలా రూ.3వేల గౌరవ వేతనం ఇవ్వాల్సిఉంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రెండు విడతల్లో గౌరవ వేత నం చెల్లించారు. సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో గత ప్రభుత్వం ఎంపీటీసీ సభ్యు లకు చెల్లించలేకపోయింది. 2024 జూలై 30న కొత్తగా కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ప్రస్తుతం వేతనాలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. ప్రస్తుత అధికారంలోఉన్న కూట మి సర్కారు వీటిపై కనీస దృష్టి సారించ లేదు. కూటమి సర్కారు వచ్చిన తర్వాత ఇప్పటికి రెండుసార్లు బడ్జెట్ కేటాయింపులు జరిగినా ప్రజాప్రతినిధుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. ఏది ఏమైనా ఎంపీటీసీలకు గౌరవ వేతనం అందని ద్రాక్షలా మారింది.



మండలపరిషత్ కార్యాలయం

సర్వసభ్య సమావేశాలకే పరిమితం

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సర్వ సభ్య సమావేశాలకు హాజరుకావడం మినహా ప్రజా సమస్యలు పరిష్కరించే పరి స్థితి లేదని పలువురు ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని, వార్డుల్లోని సమస్యను ఏదైనా తీసుకొచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదంటు న్నారు. కనీసం ప్రభుత్వ అధికారిక కార్యక్ర మాలకు ఆహ్వానించకపోవడం దారుణమ ని, నిధుల మంజూరుపై, అభివృద్ధి పను లకు నిధుల కేటాయింపుపై కనీసం సమా చారం ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని తీవ్రంగా మండిపడుతున్నారు. సమావేశా లకు హాజరై మమ అనే విధంగా టీ, బిస్కెట్లు తిని వెళ్లాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గౌరవ వేతనం మంజూరు చేయాలి



సుమారు ఏడాదిన్నర కు పైగా ఉనే గౌరవ వేతనం తక్షణమే చెల్లించాలి. అలవెన్స్ కూడా ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడి చినా మాకు ఇప్పటికీ గౌరవ వేతనాలు ఇవ్వలేదు. తక్షణమే వాటిని విడుదల చేయాలి.

– కోలపర్తి రామకృష్ణ, లక్ష్మణేశ్వరం-1, ఎంపీటీసీ సభ్యుడు

పనుల్లో వివక్ష



కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంపీటీసీ సభ్యుల గౌరవవేతనాలు ఇవ్వక పోవడమే కాదు. ప్రతిపక్ష పార్టీకు చెందిన మేము ప్రాతి నిధ్యం వహిస్తున్న గ్రామాల అభివృద్ధిపై కూడా కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. ఎంపీటీసీ సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారు.

– ఇంజేటి మేరీ రత్నం, మల్లవరం ఎంపీటీసీ సభ్యురాలు

సాగునీరు అందక ఎండుతున్న నారుమడులు

పెనుగొండ: మండలంలో సాగునీరు అందక వరి నారుమడులు ఎండుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పెనుగొండ మండలం నడిపూడి, చిన మల్లంల్లో సాగునీరు అందక ఎండుతున్న వరి నారు మడులను పరిశీలించారు. సాగు ప్రారంభంలోనే నీటి ఎద్దడి ఎదుర్కొనడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా కోడేరు బ్యాంకు కెనాల్ పరిధిలోని నడిపూడి, చినమల్లంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. సాగునీటి ఎద్దడిపై తహసీల్దారు జి.అనితకుమారికి ఫోన్‌లో సమా చారం అందించడంతో, నీటి ఎద్దడిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలంటూ స్థానిక వీఆర్వో వద్దకు వెళ్లమని చెప్పడంతో రైతులు వెళ్తే హేళనగా మాట్లాడారని ఆరోపించారు. చివరకు నీటి సంఘం డైరెక్టర్లు కూడా పట్టించుకోవడం లేదని విమర్శిం చారు. రైతుల విషయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువైందని దుయ్యబట్టారు. ఇప్పటికై నా సాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకో వాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు చిలుకూరి ముఖర్జి, కుడిపూడి ఉపేంద్ర, ముద్దల కిరణ్, మట్టపర్తి నాగరాజు, లాగా సత్య నారాయణ, సీపీఎం నాయకుడు ఎస్.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



చినమల్లంలో సాగునీటి ఎద్దడితో ఎండుతున్న నారుమడులను చూపుతున్న సీపీఎం నాయకులు

గీత వృత్తిని నాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వం

నరసాపురం: రాష్ట్రంలో గీత వృత్తిని కూటమి ప్రభు త్వం ఉద్దేశపూర్వకంగా నాశనం చేస్తుందని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నర్సింహమూర్తి విమర్శించారు. గురువారం స్థానిక మీరా గ్రంథాలయ భవనంలో నిర్వహించిన సంఘం నరసాపురం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యం ఏరులైపారు తుందని అన్నారు. అలాగ పట్టణాలు, గ్రామాలు అనే తేడాలేకుండా వీధివీధినా బెల్ట్‌షాపులు విచ్చల విడిగా పెట్టినా ఎక్సైజ్ శాఖ చోద్యం చూస్తుందని విమర్శించారు. కూటమి సర్కార్ విధానాలతో సం ప్రదాయ కల్లుగీత కార్మికులు ఉపాదిలేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముం దు గీత కార్మికుల సంక్షేమంపై అనేక వాగ్దానాలు చేసిన కూటమి సర్కారు ఇప్పుడు గీత కార్మికులను నిండా ముంచిందన్నారు. సంఘ నాయకులు బొక్కా చంటి, గుబ్బల నాగరాజు, దొంగ వెంక టేశ్వర్లు, పంపన శ్రీను, వాకా అమాల్యారావు, మల్లుల మదనమోహనరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జుత్తిగ నర్సింహమూర్తి

మధ్యవర్తిత్వానికి అధిక ప్రాధాన్యత

నరసాపురం: పెండింగ్ కేసుల పరిష్కారంలో భాగంగా కోర్టులు మధ్యవర్తిత్వానికి అధిక ప్రాధా న్యత ఇస్తున్నాయని నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు అన్నారు. గురువారం కోర్టు హాల్లో మధ్యవర్తులుగా శిక్షణ తీసుకున్న న్యాయ వాదులు, ప్యానల్ లాయర్స్, పారాలీగల్ వలం టీర్లు, న్యాయసేవాధికారసంస్థ సభ్యులకు మధ్య వర్తిత్వంపై దిశానిర్దేశం పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గంగరాజు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగ తిన కక్షిదారులకు ఉపశమనం లభిస్తుందని చెప్పారు. సమస్యలను సానుకూల వాతావరణం లో పరిష్కరించుకోవడం ద్వారా కలిగే ప్రయోజ నాలను కక్షిదారులకు వివరించాలని చెప్పారు. కేసుల రాజీ విషయంలో కౌన్సెలింగ్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. లోక్ అదాలత్ ప్రాధా న్యతను వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగొండి బాలాజీ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



పెనుగొండ: వడలి సాయినాథుని ఆలయంలో సామూహిక పారాయణ చేస్తున్న దృశ్యం



పాలకొల్లు సెంట్రల్: చండీహోమంలో పాల్గొన్న భక్తులు

పెనుగొండ: గురు పౌర్ణమి వేడుకలు గురువారం పెనుగొండ, ఆచంట మండలాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెనుగొండ, వడలి, సిద్ధాంతం, ఆచంట మండలంలోని ఆచంట, ఆచంట వేమ వరంల్లో సాయినాథుని ఆలయాలు కిటకిటలా డాయి. వడలిలోని అగస్త్యేశ్వర సాయినాథుని ఆల యంలో ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సిద్ధాంతం జ్ఞాన సరస్వతి సాయి నాథుని ఆలయంలో హోమాలు, పూజలు నిర్వహిం చారు. పెనుగొండలోని అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమాత పూజలు, అభిషేకాలు నిర్వహించి, మరకత శిల వాసవీ మాతను శాఖంబరిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారా మలింగేశ్వరస్వామి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు, చండీహోమం నిర్వహించారు. గురు వారం ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెం కన్న బ్రహ్మత్వంలో సుమారు 20 మంది దంపతులు హోమంలో పాల్గొన్నారు. హోమం అనంతరం భక్తులకు జాకెట్ ముక్కలు, స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ పసుపులేటి వాసు, అర్చకులు అనిల్ పాల్గొన్నారు. అలాగే స్థానిక సంస్కార భారతి పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఛాం బర్స్ కళాశాలలో గురువారం గురుపౌర్ణమి వేడు కలు ఘనంగా నిర్వహించారు. సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు చేగొండి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గురుపౌర్ణమి విశిష్టతను వివరిం చారు. అనంతరం విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల ప్రాంగణంలో నూతనంగా మూడు బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారుమూరి వెంకట నరసింహ రావు, సెక్రటరీ కనుమూరి సీతారామరాజు, జిల్లా కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం, రేపాక ప్రవీణ్‌భాను, డాక్టర్ ఏబీఎస్ మూర్తి పాల్గొన్నారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: ఆషాఢ పౌర్ణమి నేపథ్యంలో జుత్తిగ గ్రామ దేవత ఆలయంలో అర్చకులు వేమూరి రవి శర్మ ఆధ్వర్యంలో గురువారం చండీహోమం, రుద్ర, నవగ్రహ, మృత్యుంజయ హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోతిష్య శాస్త్ర పం డితుడు తంగిరాల వెంకట మల్లికార్జున శర్మ మాట్లాడుతూ గురువంటీ మాయ నుంచి మనల్ని తన స్వప్రకాశంతో కాపాడుతూ ఉండే మహానుభా వుడు అని వివరించారు. ఆలయ కమిటీ సభ్యుడు, సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి ఏర్పాట్లను పర్యవే క్షించారు.